**GOVERNMENT DEGREE & P.G COLLEGE (A) Siddipet**

**(RE-ACCREDITED 'A' GRADE BY NAAC) ISO CERIFIED: 9001:2015**

# World Fisheries Day - 2020

## Invited lecture by



**Dr. Karri. Rama Rao**

**Asst.Prof of Zoology**

**GOVERNMENT DEGREE COLLEGE, TEKKALI, SRIKAKULAM, ANDHRAPRADESH**

WORLD FISHERIES DAY • Nov 21

HEALTHY OCEANS • HEALTHY PLANET • HEALTHY PEOPLE

## Organiser's

**Dr.P.Ayodhya Reddy**
Vice Principal, Asst Prof of Zoology

**M.Gunakar**
Head-Dept of Zoology / Fisheries

**21st November 2020, 2:00 to 3:00 pm**

**ON ZOOM Meeting**

Organized by:

**Department of Zoology & Fisheries**




# Government Degree & PG College Siddipet organised World Fisheries Day at Campus.

**Siddipet 21-11-2020:(Press Media)**""The conference was organized as an internet platform to mark the World Fisheries Day under the auspices of the Department of Zoology and Fisheries, Local Government Degree & PG College. The keynote speaker was Dr. K. Rama Rao, Assistant Professor, Government Degree College, Tekkali, who spoke on the occasion. He said that the fisheries sector in the two states would grow rapidly in the near future, which would lead to a wide range of employment opportunities for those pursuing fisheries education."College Vice-Principal Dr. P. Ayodhyareddy said that a favorable environment has been created for the development of the fisheries sector in the state of Telangana and the construction of Mission Kakatiya and Reservoirs will brighten the lives of the fisherfolk as well as improve the skills of those who depend on water resources. Such seminars will be very useful for the students in the future as well. M. Gunakar, Head, Department of Animal & Fisheries, College said."The event was attended by Andhra Pradesh State Tekkali College faculty, Government Degree College Gajwel Principal Dr. A. Srinivas Reddy, Senior Zoology faculty Dr. Ramesh Babu and college faculty, staff and students from both the states.



# డిగ్రీ కళాశాలలో ప్రపంచ మత్స్య దినోత్సవ నిర్వహణ




కానుక సిద్దిపేట నవంబర్ 21:స్థానిక ప్రభుత్వ డిగ్రీ పిజి కళాశాల జంతుశాస్త్రం మరియు మత్స్య శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో ప్రపంచ మత్స్య దినోత్సవమును పురస్కరించుకొని అంతర్జాల వేదికగా సమావేశం నిర్వహించారు.ఇందులో ప్రధాన వక్తగా టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహాయాచార్యులు డా.కె రామారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ "నీలి విప్లవం,మత్స్య అభివృద్ధి మత్స్య కార్మికుల స్థితిగతులు,వారి యొక్క సుస్థిరాభివృద్ధి గురించి వివరించారు. ఈ మధ్య ఉభయ రాష్ట్రాలలో మత్స్య రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని దీని ద్వారా మత్స్య శాస్త్ర విద్యను అభ్యసించే వారికి అనేక రకాల ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్యార్థులంతా ఆ దిశగా ఆలోచించి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగం అభివృద్ధి చెందటానికి సానుకూల వాతావరణం నెలకొందని,మిషన్ కాకతీయ మరియు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల మత్స్య కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అదేవిధంగా జలవనరులపై ఆధారపడి జీవించే వారి యొక్క నైపుణ్యాభివృద్ధి జరుగుతుందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పి.అయోధ్యరెడ్డి తెలిపారు.ఇలాంటి సదస్సులు విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఇంకా ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ చేపడతామని కళాశాల జంతు మత్స్య శాఖల విభాగాధిపతి ఎం.గుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్కలి కళాశాల అధ్యాపకులు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ ప్రిన్సిపాల్ డా.ఎ.శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ జంతుశాస్త్ర అధ్యాపకులు డా.రమేష్ బాబు మరియు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు ఇరురాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవన విధానంపై వెబినార్

**టెక్కలి:** సముద్రంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవన విధానం ఎంతో ఆసక్తికరమని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామారావు అన్నారు. శనివారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా స్థానిక కళాశాలతో పాటు తెలంగాణాలోని సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వెబ్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మత్స్యసంపదను మరింత అభివృద్ధి చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. ఇదే నేపథ్యంలో పోర్టుల అభివృద్ధి, మత్స్యకారులను ఆదుకునే చర్యల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు మరింత ఆలోచన చేయాలన్నారు. ఈ సందర్భంగా సముద్ర జలాల కాలుష్యం, నదులు, చెరువుల్లో చేపల పెంపకాలు, వలలు, బోట్లు, మర పడవల వినియోగం, జాలర్ల వలసలు తదితర అంశాలపై వివరిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



వెబ్‌నార్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రామారావు

సాక్షి Sun, 22 November 2020
https://epaper.sakshi.com/c/56521902